
TIMES OF VARTHA (02-04-2025)MADKa_times of varha main (13-2).qxd 4/2/2025 6:12 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ బుధవారం, 02 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 240 పేజీలు 09 వెల : 6/-

## నేడు లోక్‌సభకు వక్ఫ్ బిల్లు

- 8 గంటల పాటు చర్చ బిఎసి సమావేశంలో నిర్ణయం వాకౌట్ చేసిన ప్రతిపక్షాలు
- ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్ బిల్లును అడ్డుకోవడానికి ఇండియా
- కూటమి వ్యూహం ఢిల్లీలో అదనపు బలగాల మోహరింపు భద్రత కట్టుదిట్టం

**న్యూఢిల్లీ :** ప్రతిపక్షాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును బుధవారం ప్రభుత్వం సభలో ప్రవేశపెడుతోం ది. బిల్లుపై చర్చ అనంతరం బిల్లును ఆమోదించే అవకాశం ఉంది.బిల్లుపై ఎనిమిది గంటలపాటు చర్చ జరగాలని ప్రతిపాదించారు. మైనారిటీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రి జిజు బిల్లును సభలో ప్రవేశపెట్టి ,బిల్లును పరిశీలించి ఆమోదించవలసిందిగా సభ్యులను కోరనున్నారు. లోక్ సభ స్పీ కర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమాల నిర్ణాయక కమిటీ సమావేశంలో వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టే అం శంపై నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లును గత సంవత్సరం ప్రవేశపెట్టారు. ఆ సమయంలో బిల్లును విస్తృత చర్చలకో సం సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. కమిటీ లో విస్తృత స్థాయి చ ర్చల అనంతరం కేంద్ర ప్రభుత్వం బిల్లులో కమిటీ సిఫార్సు చేసిన పలు మార్పులు, చేర్పులను ఆమోదించింది. బిల్లును కూలంకషంగా చర్చించేందుకు 12 గంటల పాటు చర్చకు అనుమతించాలని బీఏసీ సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు డి మాండ్ చేయగా, ఇంకా పలు కీలకమైన అంశాలపై చర్చకు వీలుగా చర్చా సమయాన్ని కుదించాలని ప్రభుత్వం సూచించింది. చర్చా సమయంపై బీఏసీ సమావేశంలో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య వాడి వేడి చర్చ కారణంగా ప్రతిపక్ష సభ్యులు వాకౌట్

మిగతా 8లో..

# ఇంచు భూమీ తీసుకోలేదు

## 400 ఎకరాలకు బదులుగా 397 ఎకరాలిచ్చాం

- యూనివర్సిటీ భూముల లెక్క తేల్చి టైటిలిస్తాం
- హెచ్‌సీయూతో మాది భావోద్వేగ బంధం
- విద్యార్థులు బీజేపీ, బీఆర్ఎస్ ట్రాప్‌లో పడకండి
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)కు చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రులు డి.శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై వివరణ ఇచ్చారు. ”కంచె గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25లో 400 ఎకరాల భూమిని 2004లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం క్రీడా వసతుల అభివృద్ధికి ఐఎంజీ అకడమీస్ భారత ప్రయివేట్ లిమిటెడ్‌కు కేటాయించింది. అందుకు బదులుగా గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. దాంతో ఆ వివాదం అక్కడితో ముగిసింది. ఐఎంజీ సంస్థ ప్రాజెక్టును ప్రారంభించకపోవడంతో 2006లో భూ కేటాయింపును రద్దు చేసింది. దాంతో ఐఎంజీ సంస్థ 2006లో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత 2024లో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దాంతో ఐఎంజీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. అక్కడ కూడా ఆ సంస్థకు చుక్కెదురైంది. ఆ భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది. ఐటీ, ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆ 400 ఎకరాలు కేటాయించాలని టీజీఐఐసీ 2024, జూన్ 19న ప్రతిపాదనలు సమర్పించింది. ప్రభుత్వ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి ఆ భూమి హక్కులను టీజీఐఐసీకి బదలాయిస్తూ 2024, జూన్ 24న ఉత్తర్వులు జారీ చేశారు” అని భట్టి తెలిపారు. న్యాయస్థానంలో కొట్లాడి వేల కోట్ల విలువైన భూమిని రాష్ట్రానికి తీసుకొచ్చామనీ, ఇది ప్రజల విజయమని పేర్కొన్నారు. ప్రయివేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన వేల కోట్ల విలువైన భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇచ్చిన ప్రభుత్వాన్ని శభాష్ అని ప్రశంసించాల్సిన ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి అప్పగించామే తప్ప ఇందులో ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదన్నారు. ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హైటెక్ సిటీలో ఫేస్ 1, ఫేస్ 2కి పునాదులు వేయడంతోనే హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందని గుర్తు చేశారు. ”హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో నాకు శ్రీధర్‌బాబుకు భావోద్వేగ బంధముంది. అక్కడ చదువుకున్న విద్యార్థులుగా దాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తప్పకుండా సహకారం అందిస్తాం. హెచ్‌సీయూలో చదివిన ప్రతి విద్యార్థికి బయటకు రాగానే ఉద్యోగాలు రావాలని, మంచి భవిష్యత్ ఉండాలని మా ప్రభుత్వం కోరుకుంటుంది” అని భట్టి తెలిపారు.

### బీఆర్ఎస్, బీజేపీ గ్లోబల్ ప్రచారం: పొంగులేటి

కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిపై బీఆర్ఎస్, బీజేపీ గ్లోబల్ ప్రచారం చేస్తున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం విద్యార్థులను, ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లేఔట్‌లో ఈ భూముల్లో ఉన్న న్యాచురల్ రాక్ ఫార్మేషన్స్, మష్రూమ్ రాక్‌ను మిన హాయించామని చెప్పారు. ప్రయివేటు వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం కాకుండా పోరాటం చేసి కాపాడిన

మిగతా 9లో..

## ఎదురులేని పంజాబ్

- లక్నో సూపర్‌జెయింట్స్ ఘన విజయం
- ఛేదనలో మెరిసిన ప్రభుసిమ్రన్, శ్రేయస్
- లక్నో 171/7, పంజాబ్ కింగ్స్ 177/2




**లక్నో :** పంజాబ్ కింగ్స్ జోరు కొనసాగుతుంది. ఐపీఎల్18లో శ్రేయస్ అయ్యర్ సేన వరుసగా రెండో మ్యాచ్‌లో విజయఢంకా మోగించింది. మంగళవారం లక్నోలో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌పై పంజాబ్ కింగ్స్ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. 172 పరుగుల ఛేదనలో ఓపెనర్ ప్రభుసిమ్రన్ సింగ్ (69, 34 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సలు) అర్ధ సెంచరీతో మెరువగా.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (52 నాటౌట్, 30 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సలు), నెహల్ వధేరా (43 నాటౌట్, 25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సలు) మెరుపు ఇన్నింగ్స్‌లతో కదం తొక్కారు. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య (8) విఫలమైనా టాప్-4 బ్యాటర్లలో ముగ్గురు దంచికొట్టారు. మరో 22 బంతులు మిగిలి ఉండగానే పంజాబ్ కింగ్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 171 పరుగులే చేసింది. నికోలస్ పూరన్ (44, 30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలు), ఆయుశ్ బదాని (41, 33 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సలు) రాణించారు. ఓపెనర్ మిచెల్ మార్ష్ (0), కెప్టెన్ రిషబ్ పంత్ (2) విఫలం అయ్యారు. ఎడెన్ మార్‌క్రామ్ (28), డెవిడ్ మిల్లర్ (19) అంచనాలను అందుకోలేదు. ఆఖర్లో అబ్దుల్ సమద్ (27, 12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలు) లక్నోకు మెరుగైన స్కోరు అందించాడు. పంజాబ్ పేసర్ అర్షదీప్ సింగ్ (3/43) మూడు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.

దంచికొట్టారు : ఊరించే ఛేదనలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య (8) పవర్‌ప్లేలోనే వికెట్ పారేసుకున్నాడు. మరో ఓపెనర్ ప్రభుసిమ్రన్ సింగ్ (69)తో జతకలిసిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (52 నాటౌట్) మ్యాచ్‌ను పంజాబ్ వశం చేశాడు. పవర్‌ప్లేలో 62/1తో నిలిచిన పంజాబ్‌ను అయ్యర్, ప్రభుసిమ్రన్ దూకుడుగా నడిపించారు. ప్రభుసిమ్రన్ మూడు సిక్సర్లు, ఆరు ఫోర్లతో 23 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేశాడు.

మిగతా 9లో..



## వైభవంగా రజతోత్సవ సభ

- రాష్ట్రంలో కేసీఆర్ పాలన తిరిగి తెస్తాం.. తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష
- రామప్పకు యునెస్కో గుర్తింపు, ఓరుగల్లు అభివృద్ధి ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే
- రజతోత్సవ సభ నేపథ్యంలో పార్టీ అధినేతతో ఉమ్మడి వరంగల్ జిల్లా నేతల భేటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ రజతోత్సవ సభను కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు ప్రతినబూనారు. కేసీఆర్ పరిపాలనను తిరిగి రాష్ట్ర ప్రజలకు అందిస్తామని శపథం చేశారు. తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు, వరంగల్‌లో కాకతీయ టెక్స్‌టైల్ పార్క్, చెరువుల పునరుద్ధరణకు మిషన్ కాకతీయ పేరుపెట్టడం, రాజముద్రలో కాకతీయ కళాతోరణం ఏర్పాటు వంటివి కేసీఆర్ హయాంలోనే సాధ్యమైందని సంతోషం వ్యక్తంచేశారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా ముఖ్య నేతలు ఎర్రవెల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సభ నిర్వహణ, ఏర్పాట్లపై కేసీఆర్‌తో చర్చించారు. పార్టీ అధినేత నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. రజతోత్సవ మహాసభ బాధ్యతలను తమ జిల్లాకు అప్పగించినందుకు కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు తకళ్లపల్లి రవీందర్‌రావు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, తాటికొండ రాజయ్య, సత్యవతిరాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, దాస్యం వినయ్‌భాసర్, చల్లా ధర్మారెడ్డి,

మిగతా 9లో..

## మయన్మార్ భూకంపంలో మృతులు 2,719 మంది

ఒక పక్క అంతర్యుద్ధం, మరో పక్క భారీ భూకంపంతో కుదేలవుతున్న మయన్మార్ లో పరిస్థితి దారుణంగా ఉంది. దేశం అతి పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. భూకంపం కారణంగా 2,719 మందికి పైగా చనిపోయారు. 4,521 మందికి పైగా గాయపడ్డారు. మరో 441 మంది జాడ తెలియడం లేదు.మయన్మార్ వ్యాప్తంగా దాదాపు 10 వేల భవనాలు నేలమట్టం అయ్యాయని చెబుతున్నారు. శిథిలాలకింద ఇంకా ఎంతమంది మరణించారో అనిభయపడుతున్నారు.మృత్యుంజయులు.. భూకంపం కారణంగా కుప్పకూలిన భవనాల శిథిలాలనుంచి రిస్క్యూ బృందాలు పలువురిని రక్షిస్తున్నారు. మయన్మార్ రాజధానిలో శిథిలాల కింద నుంచి 63 ఏళ్ల మహిళను రక్షించారు. భారీ భూకంపం దేశాన్ని కుదిపేసిన 91 గంటలతర్వాత ఆ మహిళ సురక్షితంగాబయటపడింది. భూకంపం కారణంగా కూలిపోయిన అతి పెద్ద అపార్ట్ మెంట్ కాంప్లెక్స్ స్కై విల్లా శిథిలాల నుంచి చైనా రిస్క్యూ బృందం నలుగురిని రక్షించిందని మయన్మార్ సైనిక అధికార గ్లోబల్ న్యూ లైట్ ఆఫ్ మయన్మార్ వెల్లడించింది. వారిలో ఐదేళ్ల చిన్నారి,ఓ గర్భిణీ స్త్రీ కుడా ఉన్నారట. 60 గంటల పాటు శిథిలాలకింద ఉన్న వారిని రక్షించారు. ఇలాగే పలువురు మృత్యుంజయుల

## మళ్లీ పెరిగిన మందుల ధరలు

- డయాబెటిస్, పెయిన్ కిల్లర్స్, గుండెజబ్బులు సహా జాబితాలో 900 రకాల మందులు
- 1.74 శాతం పెంచినట్లు ఎన్‌పీపీఏ ప్రకటన



**న్యూఢిల్లీ :** దేశీయంగా 900 రకాలకు పైగా ఔషధాల ధరలు పెరిగినట్లు నేషనల్ ఫార్మాస్యుటికల్ ప్రైజింగ్ అథారిటీ ప్రకటించింది. ఏప్రిల్ 1 నుంచి కొత్త ధరలు అమలులోకి వచ్చాయి. ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి వ్యాధుల చికిత్స కోసం ఉపయోగించే ఔషధాలు, పెయిన్ కిల్లర్లు ధరలు 1.74 శాతం పెరిగాయి. టోకు ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా తయారీదారులు ప్రభుత్వం నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా ఔషధాల ధరలను సవరించవచ్చు.

TIMES OF VARTHA (02-04-2025)MADKa_times of varha main (13-2).qxd 4/2/2025 6:12 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
02-04-2025



## మండల వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ

### పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు





టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని బోనకల్ మండల వ్యాప్తంగా ఈ సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం లోని రేషన్ షాప్ నెంబర్ 1,2లో సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోవిందపురం (ఏ) గ్రామంలో భాగం నాగేశ్వరరావు, ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యం కు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు గోవింద పురం ఏ గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు, బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు శ్రీనివాసరావు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాసంగుల పాటి కోటేశ్వరరావు , గ్రామ కాంగ్రెస్ నాయకులు యార్లగడ్డ కృష్ణయ్య ,మండల మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ , మాజీ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, రేషన్ షాప్ డీలర్లు మోర్ల అశోక్ కుమార్, భూక్యా వరలక్ష్మి ,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి పై పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ నేతలు ఫిర్యాదు

### 420 హామీలు అమలు చేయకపోవడంపై ఫిర్యాదు

టైమ్స్ అఫ్ వార్త – చంద్రుగొండ



ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు 420 హామీలు ఇచ్చి ఆ హామీలను అమలు చేయకపోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుకాని 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజలను మోసం చేసినందుకుగాను ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల పార్టీ అధ్యక్షులు ధారా వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా నాయకులు మేడ మోహన్ రావు, రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు నరుకుల్ల వాసు, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు సురా వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, చల్ల జానకి రాములు, మాజీ సర్పంచ్ పాండ్ల అంజన్ రావు, మాజీ ఉపసర్పంచ్ బానోత్ బాలు, రమేష్ నాయక్, యువజన నాయకులు బడికల శ్రావణ్ కుమార్, బాద్షా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంకాయలపాటి బాబురావు, సీనియర్ నాయకులు ఓరుగంటి రాములు, హంజా, టేక్కేర్ల వెంకటన్న, అజ్మీర రమేష్, తిప్పనపల్లి యువజన నాయకులు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల దొంగలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ



గత కొన్ని ఏళ్లుగా తన చెరువులోని చాపలు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకొని పోతున్నారని వెంటనే వారిని పట్టుకుని చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో రైతు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన బానోతు రంగా కు రావికంపాడు దుబ్బతండాల గ్రామాల మధ్యలో అతని సొంత భూమిలో చేపల చెరువును తొవ్వించి అందులో చేపల పెంపకం చేస్తున్నాడు. గత కొన్ని ఏళ్లుగా గుర్తు తెలియని వ్యక్తులు చేపలను ఎత్తుకెళ్తున్నారు. ఇది గమనించిన రైతు రంగ ఆదివారం రాత్రి కాపు కాయగా కొంతమంది వ్యక్తులు చాపలు పట్టుకుని వెళ్తున్నారు. అది గమనించి వెంటపడగా చేపలు, వలలను, అక్కడే వదిలేసి దుండగులు పారిపోయారు. ఇదే విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

## పర్వతగిరి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్



పర్వతగిరి,01ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:

ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మంగళవారం పర్వతగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సాయంత్రం సమయాలలో గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, రాత్రి వేళలో రౌడీషీటర్ పై నిఘా ఉంచాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు ఏమైనా ఉంటే తనని నేరుగా కలవాలని తెలిపారు.

## పేదలకు ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీ

- సన్నబియ్యం పంపిణీ చేసిన తొలి రాష్ట్రంగా నిలవనున్న తెలంగాణ
- నిరుపేదల మోములో ఆనందం నింపిన సీఎం రేవంత్ రెడ్డి
- సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



పర్వతగిరి,01ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:

తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ కానుకగా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంతోపాటు సోమారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఆయన కల్పించిన అవకాశంతో సన్నబియ్యం పంపిణీ పతకాన్ని తను ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పేదలకు రోటీ, కపుడా, ఔర్ మఖాన్ అనేది ఇందిరాగాంధీ నినాదం, అదే కాంగ్రెస్ పార్టీ విధానమని, ప్రతి పేద కుటుంబం ఆకలి తీర్చేందుకే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవనుందని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన వారు వాటిని తినలేక మధ్య దళారులకు అమ్ముకోవడం వలన మధ్య దళారులు వాటిని మిల్లర్లకు అమ్మడం వలన మిల్లర్లు వాటిని రీసైకిలింగ్ చేసి సన్న బియ్యం రూపేనా మార్కెట్లోకి తీసుకు వచ్చి ప్రజలకు అమ్మడం వలన ప్రజలు వాటిని కొనుగోలు చేసి మోసపోతు, నష్టపోతున్నారు అని తద్వారా సోనియా గాంధీ తీసుకువచ్చిన ఆహార భద్రత చట్టం యొక్క ఉద్దేశ్యం నెరవేరడం లేదని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉగాది కానుకగా ప్రజా పంపిణీ చౌక ధరల దుకాణాల ద్వారా మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒక విప్లవవాత్మకమైన మార్పు సన్న బియ్యం పంపిణీ. రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంతో రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదల ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. మంగళవారం నుండి రాష్ట్ర మంతటా దారిద్ర్య రేఖకు దిగిన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ అవుతుందని తెలిపారు. రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కావడం గొప్ప విశేషమని తెలిపారు. ఇందిరాగాంధీ నినాదం పేదలకు రోటీ, కపుడా ఔర్ మకాన్ అందించాలని సంకల్పించి పేదలకు ఉండడానికి గూడు, తినడానికి కూడు ప్రభుత్వాలే అందించాలని చెప్పిన మాటకు కట్టుబడిన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చాలి, పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## మత విద్వేషాలు రెచ్చగొట్టడమే రాష్ట్ర బీజేపీ ఎంపీల లక్ష్యం

### ప్రజాస్వామ్యం పై నమ్మకం లేని బీజేపీకి దేశాన్ని పాలించే నైతిక అర్హత లేదు

### జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ సభలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ,01ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:





తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీకి 8 మంది ఎంపీలు ఉన్నారని వారి వల్ల మన రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదని, వారు కేవలం ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని కోడెం కన్వెన్షన్ హాల్ లో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృతస్థాయి సన్నాహక సమావేశాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన నాడు బీజేపీ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి అమిత్ షా నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ ను అవమానపరిచిందని ఆరోపించారు. ఓటు హక్కు ద్వారా సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ మాకు దేవుడేనని స్పష్టం చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు ఆపాలన్నారు. జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య%శీ% పై ఏ మాత్రం నమ్మకం లేని బీజేపీకి దేశాన్ని పరిపాలించే నైతిక అర్హత లేదని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మండల, గ్రామ నాయకులు జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, జిల్లా నాయకులు డాక్టర్ పులి అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, ఐనవోలు, పర్వతగిరి, వర్ధన్నపేట, హసన్ పర్తి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎద్దు సత్యనారాయణ, పోరెడ్డి మహేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 32 కిలోల ఎండు గంజాయి పట్టివేత

### ఇద్దరు గంజాయి రవాణాదారుల అరెస్ట్

### 16లక్షల పై చిలుకు విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

వర్ధన్నపేట,01ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:

అక్రమంగా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను వర్ధన్నపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటలకు ఒక నమ్మదగిన సమాచారం మేరకు వర్ధన్నపేట పోలీసులు వర్ధన్నపేట బస్టాండ్ పక్కనగల భారతీయ స్టేట్ బ్యాంకు ముందు ఇద్దరు గంజాయి రవాణా చేస్తున్న నేరస్తులైన సామ్సంగ్ దళ బెహరా తండ్రి ఇసాక్ దళ బెహరా(33) కులం:ఆదివాసి, వృత్తి:వ్యవసాయం నివాసం జ్యోతి నగర్,సురడ, గంజాం జిల్లా,ఒడిస్సా రాష్ట్రం, మార్తో రహేతో భర్త గిరిజన్ (40) కులం:ఆదివాసి, వృత్తి:వ్యవసాయం నివాసం జ్యోతి నగర్, సురడ, గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రం అను ఇద్దరూ వారికి తెలిసిన గంజాయి వ్యాపారం చేస్తున్న సయోని ఆనే మహిళ ద్వారా గంజాయి రవాణా చేయుటకు ఒప్పందం చేసుకొని, ఆమె ఇచ్చిన గంజాయిని తీసుకొని ఒడిస్సా రాష్ట్రంలోని చత్రపూర్ వద్ద ఈనెల 28 రోజున రాత్రి 8:00 గంటలకు పూరి టు తిరుపతి వెళ్ళు రైలు ఎక్కి ఈనెల 29 రోజున మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ వద్ద ట్రైన్ దిగి మరల 4:00 గంటలకు విజయవాడ నుండి అహ్మదాబాద్ వెళ్ళు నవజీవన్ ఎక్స్ప్రెస్ ఎక్కి సూరత్ వెళ్ళుచుండగా అందాజ రాత్రి 8:00 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకొనగా అచట పోలీసులు బోగీలు చెక్ చేయుచున్నది చూసి, నేరస్తులు ఇద్దరి వద్ద గల గంజాయి ఉన్న బ్యాగులను తీసుకొని ట్రైన్ దిగి వెనుక ద్వారం గుండా బయటకు వెళ్లి పక్కనే గల బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రోజు రాత్రి ఉండి తెల్లవారి 30తేదీన ఉదయం10:00 గంటలకు అలా సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ కి వెళ్లగా ఇక్కడ పోలీసులు కనపడక మరల తిరిగి బస్టాండ్ కి వచ్చి ఆరోజు మొత్తం అక్కడే ఉండి తేదీ 31 రోజున ఒక ఆటో ఎక్కి కొంత దూరం వెళ్లి ఎవరూ లేని ప్రదేశంలో ఆటో దిగి రోజు మొత్తం అక్కడే ఉండి తేదీ 1.04.2025 రోజున తిరిగి సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ దారి కొరకు మెయిన్ రోడ్డుకి రాగా వారు దగ్గర్లోనే వర్ధన్నపేట బస్టాండ్ ఉన్నదని చెప్పగా మేము బస్టాండ్ పక్కన గల ఎస్బిఐ బ్యాంకు ముందు బస్సు కోసం, ఎదురుచూస్తుండగా మేము వెళ్లి పట్టుకున్నామని వారి వద్ద 32.750 కేజీల రెండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, విలువ అందాజ రూ.16,37,500 ఉంటుందని, ఇద్దరు నేరస్థులను రిమాండ్ కు తరలించినట్లు ఏసిపి నర్సయ్య తెలిపారు. ఈ సమావేశంలో సీఐ శ్రీనివాస్ రావు, ఎస్ఐ మెరుగు రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెరుగు రమేష్ నియామకం

హైదరాబాద్, 01ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:



తెలంగాణ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా హనుమకొండ అడ్వకేట్స్ కాలనీకి చెందిన మెరుగు రమేష్ నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్ నేషనల్ హ్యూమన్ రైట్స్ బషీర్బాగ్ ఆఫీసులో మెరుగు రమేష్ కు హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ కె.అనిల్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మెరుగు రమేష్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, నేషనల్ హ్యూమన్ బీయింగ్ ప్రెసిడెంట్ అంజలి, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ చైర్మన్ కే.అనిల్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ అధికారాలు తెలిపారు. ప్రజాస్వామ్యం మానవ హక్కులను కాపాడటం, న్యాయ పరిరక్షణ, ఉదాహరణకు కోర్టుకు వెళ్లిన న్యాయం జరగకపోగా సమస్యకు పరిష్కారం దొరకక ఇబ్బందులకు గురవుతున్న, పేద ప్రజలకు న్యాయపోరాటం చేసి కోర్టుకు ప్రభుత్వానికి నివేదిక పంపించి, న్యాయమైన సలహాలు ఇస్తూ, పేద ప్రజల పక్షాన హ్యూమన్ రైట్స్ పోరాటం చేస్తుందని అన్నారు. అలాగే ఈ కమిటీలో చీఫ్ జస్టిస్ రిటైర్డ్ జడ్జ్ హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఒకరు ఉమెన్ స్త్రీ సాధికారత మహిళల పట్ల సమన్యాయం కోసం. రెండవది మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, చైల్డ్ లైన్ ఎం.జి.ఓ.ఎస్. స్వచ్ఛంద సేవాభావం కలిగిన వ్యక్తులు ఉంటారని అన్నారు. అలాగే ఈ కమిటీలో చైర్ పర్సన్, ప్రైమ్ మినిస్టర్, స్పీకర్ ఆఫ్ లోక్ సభ, డిప్యూటీ స్పీకర్ రాజ్యసభ, లీడర్ ఆఫ్ చైర్ పర్సన్, సెంట్రల్ హోమ్ మినిస్టర్ (6గురు) లు అధికారులుగా ఉంటారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సుప్రీంకోర్టు కు మానవ హక్కుల పరిరక్షణ నివేదికను పంపిస్తారని తెలిపారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
02-04-2025
3

# సన్న బియ్యం పంపిణీ పేదల పాలిట వరం

- సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం
- పేద ప్రజల సంక్షేమం కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్
- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలో నూతనంగా ప్రవేశపెట్టిన పేద ప్రజలకు రేషన్ కార్డును ప్రతి వ్యక్తికి సన్నబియ్యం ఒక మనిషికి ఆరు కెజీల చొప్పున పంపిణీ ప్రారంభం జరగడం శుభసూచకం అన్నారు. ఈ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నం పెట్టిన ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు అభినందనలు తెలుపుతున్నామన్నారు.గత రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి హుజూర్నగర్ లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి సన్నబియ్యం ప్రారంభోత్సవం చేశారు. ఈరోజు నేను తుంగతుర్తి నియోజకవర్గం లోని నూతనకల్ మద్దిరాల, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, తుంగతుర్తి మండలాలలో తెలంగాణ ప్రజలకు సన్నబియ్యాన్ని డీలర్ల ద్వారా పంపిణీ చేయడం సివిల్ సప్లై ద్వారా వారికి అందివ్వడం జరుగుతుందన్నారు.రైతు ప్రభుత్వంగా మనం పండించిన బియ్యాన్ని మనమే పేదవారికి అందరికీ సమానంగా తినే బియ్యం సన్నవి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైతు కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నరసయ్య తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ సమక్షంలో గ్రామ ప్రజలు మహిళలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల యువజన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీలో తహసీల్దార్ పున్నం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని ముష్టికుంట్ల, చిన్న బీరువల్లి, గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బోనకల్ మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ పిల్లల మర్రి నాగేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్, మైథిలి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బోయినపల్లి వెంకటేశ్వర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు హసన్, జానీ మియా, ముస్తఫా, దొప్ప కృష్ణ,ఆయా గ్రామ డీలర్లు అచ్చయ్య బాలరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన అంబటి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామం నుండి చింతకాని తుమ్మలమ్మ చెరువు మీదుగా చింతకాని వెళ్లే రోడ్డును మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు పరిశీలిం చారు. తుమ్మలమ్మ చెరువు అలుగు దగ్గర కాంక్రీట్ పనులను పరిశీలించి కాంట్రాక్టర్కు తగు సూచనలు చేసినారు .కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామస్తులు ఆలస్యం బసవయ్య, ఓలేటి రమేష్, రైతులు ,కాంట్రాక్టర్ బ్రహ్మం తదితరులున్నారు.

## ప్రజా పాలనలో పేదలకు సన్న బియ్యం

అంబటి వెంకటేశ్వరరావు.



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని చిన్న మండవ,పాతర్లపాడు,రేపల్లెవాడగ్రామంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చింతకాని మండల తహసీల్దార్ కూరపాటి అనంతరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూదేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సన్న బియ్యాన్ని రీసైకిల్ చేయకుండా భోజనం చేయాలి, పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వం ఎంత ఖర్చైనా కూడా లెక్కచేయకుండా సన్న బియ్యం అందిస్తుందని, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని పేర్కొన్నారు. కార్యక్రమంలోఖమ్మం మార్కెట్ కమిటీమాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్, కన్నెబోయిన గోపి, తెలుగుదేశం మండల నాయకులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, తోటకూరి ప్రగతి,కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ ,మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, పాతర్లపాడు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్ రావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి తడికమల్ల రమేష్, మండల సేవాదళ్ అధ్యక్షులు పరచగాని సతీష్, మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా శేషగిరి, కొత్తపల్లి బసవయ్య, పరచగాని వెంకట్రాములు,బండి శ్రీను, సొసైటీ డైరెక్టర్ మద్దినేని పరిణిత, బొర్రా లక్ష్మీ నారాయణ ,మరీదు రామకృష్ణ, పరచగాని లక్ష్మణ్, నరసింగుల బిక్షం, వలపర్ల రమేష్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన కుటుంబానికి అండగా ఉంటాం

ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని అళ్ళపాడులో ఒకే ఇంట్లో ముస్లిం కుటుంబానికి చెందిన పఠాన్ యూసఫ్ ఖాన్ (60 ),పఠాన్ కరిముల్లా ఖాన్ అనే తండ్రి, కొడుకులు ఇద్దరు పవిత్ర రంజాన్ పండుగ రోజున ప్రమాద శత్తు చెరువులో పడి చనిపోవడం మండల యావత్ ముస్లిం సమాజానికి దిగ్భ్రాంతిని కలగజేసిందని వారి మృత దేహాలను సందర్శించిన ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా విచారం వ్యక్తం చేశారు. పవిత్ర రంజాన్ పండుగ రోజు చనిపోయిన తండ్రి, కొడుకుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తగిన ధైర్యం అల్లా ప్రసాదించాలని కోరుతూ మండల ముస్లిం ఐక్య సంఘం పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి కుటుంబానికి ముస్లిం ఐక్య సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. గ్రామంలో చెరువు చాలా ప్రమాదకరంగా ఉన్నందున మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తామని ఉర చెరువు కు రిటర్నింగ్ వాల్ నిర్మించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి చాంద్ సాహెబ్ ,సెంట్రల్ కమిటీ సభ్యులు జానీ మియా ,మండల కార్యదర్శి దస్తగిరి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం సన్నబియ్యం పంపిణీ

**పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచన**

**ఇల్లందలో సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు**







వర్ధన్నపేట,01ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:

గతంలో ఏ ప్రభుత్వాలు పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలన్న ఆలోచన చేయలేదని, నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచన, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని, ప్రతి పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామని, భవిష్యత్తులో ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పథకాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని, ఉగాది, రంజాన్ పండుగల శుభ సందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తు అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు తెలిపారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామన్నారు. దేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిందని, ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది. రైతుల శ్రమ ఎక్కడికీ పోదు, ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశాం, మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించాం, రైతు భరోసా రూ.10 వేల నుంచి 12 వేలకు పెంచిన గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారు. రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది, సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, నాయకులు మహమ్మద్ చోటే, పోశాల వెంకన్న గౌడ్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడమే ఇందిరమ్మ రాజ్యం

సన్న బియ్యం ప్రారంభించిన ఎమ్మెల్యే సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



మండల కేంద్రంలోని రేషన్ దుకాణాల్లో ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేయడంతోపాటు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణం ( రేషన్ దుకాణం) నందు సన్న బియ్యం ప్రారంభించి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ శాతం మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల, అణగారిన, దళిత,గిరిజన, మైనారిటీ ప్రజలకు మూడు పూటలా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యామని ఆయన చెప్పారు. ప్రతి పేదవాళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా పనిచేస్తుందని అన్నారు.బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరోజు సన్నబియ్యం ప్రజలకు పంపిణీ చేసింది లేదని ఇచ్చిన దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల తయారీకి కంపెనీకి వెళ్లిన పట్టించుకోలేదని, బియ్యం మార్పులకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం దారిద్ర రేఖకు దిగున ఉన్న ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ కార్డుల మంజూరి విషయంలో బిఆర్ఎస్ పాలకులు ఉదాసీనంగా వ్యవహరించారని విమర్శించారు. ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో వంటచేసి స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ , రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ కు రుచి చూపించిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సొజు చామంతి నరేష్ అనంతరం సన్న బియ్యం వంట బాగుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, తహశీల్దార్ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, యువజన నాయకులు వంశీ, పత్తేపురం సుధాకర్, ఎస్ టి సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్,గజ్జి లింగయ్య, రామోజీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో పేద ప్రజల జీవితాల్లో సంతోషాలు

యావత్ భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శం

మూడున్నర కోట్ల మందికి అన్నం పెట్టే ఈ పథకం చారిత్రాత్మకం : బీపీ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఒకప్పుడు వరి బియ్యం దొరికితేనే పండగ. కానీ ఇప్పుడు సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజల జీవితాల్లో ప్రతిరోజు పండుగను తీసుకొచ్చింది తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ అని కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ అభిప్రాయపడ్డారు. స్థానిక మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను బీపీ నాయక్ సందర్శించారు. పటిష్టమైన సన్న బియ్యం పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండగ పూట పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్ప నిర్ణయంతో ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నాయకత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మిగతా మంత్రుల చేతుల మీదగా రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ ప్రజా ప్రభుత్వం పేదల పక్షపాతిగా మరోసారి నిరూపించుకుంది. అంత్యోదయ రేషన్ కార్డుదారులకు 35 కేజీలు, మిగతా వారికి తల ఆరు కేజీల చొప్పున రాష్ట్రంలో 85 శాతం మంది తెలంగాణ ప్రజల కడుపు నింపుతున్న ఈ బృహత్కార పథకం చారిత్రాత్మకమని కొనియాడారు. ఆహార భద్రత పథకం, రేషన్ సరఫరా పథకం, ప్రజలకు 1.90 పైసలకే కిలో బియ్యం లాంటి అనేక సంస్కరణలతో పాటు ఉచిత సన్న బియ్యం పంపిణీ కూడా చరిత్ర సృష్టిస్తుందని అన్నారు. గత కెసిఆర్ పాలనలో నాణ్యమైన రేషన్ బియ్యానికి గతి లేదని, కెసిఆర్ తరచూ మాట్లాడుతూ హంగర్ ఇండెక్స్ లెక్కల ప్రకారం ఆకలి చావుల్లో తెలంగాణ ఉంది అంటూనే పేద ప్రజలకు నాణ్యమైన రేషన్ బియ్యం అందించడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలోనే ప్రతి నెల 11 వేల కోట్లు ఖర్చు అయినా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల బ్రతుకులు మార్చాలి అన్న సంకల్పంతో కడుపునిండా అన్నం పెట్టే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. యావత్ భారత దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ మాత్రమే ఉంటుందని బిపి నాయక్ అన్నారు. సన్న ఒడ్లు రైతులకు ప్రోత్సాహకరంగా మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ 500 రూపాయలు ప్రకటించి రైతు బాంధవుడు, దార్శనీకుడిగా రేవంత్ రెడ్డి పేరు ప్రఖ్యాతలు గడిచారని అన్నారు. ప్రతిపక్షాలు పేదలకు అన్నం పెడుతున్న కార్యక్రమం పైన కూడా వివాదాస్పద విమర్శలు చేయడం రాజకీయాల్లో అత్యంత దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు. పేద ప్రజలు ఆనందంగా అన్నం తినే భాగ్యాన్ని కూడా ప్రతి పక్షాలు ఓర్వలేకపోతున్నారేమోనని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలు కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# బీదలకు సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం

- సన్న బియ్యం పథకాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలి
- చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి
- రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశంలో ఎక్కలేని విధంగా రాష్ట్రంలోని బీదవారికి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పథకాన్ని ఉగాది పర్వదినాన్న ప్రారంభించగా, మంగళవారం పట్టణంలో రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఫోన్ కాల్ లో మాట్లాడుతూ, దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పర్వదినాన ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు నల్గొండ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మేరకు రేషన్ షాపులలో పేద ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో సైతం ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని, కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని మరో మారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, పుల్లూరి లక్ష్మణ్, నెరువట్ల శ్రీనివాస్, గడ్డం రజిని, ఎండి జమీల్, కనకం రాజు, సుకూర్, బుర్ర ఆంజనేయులు, మంకు రమేష్, బూడిద శంకర్, పిండి ఐలయ్య, రాచర్ల రవి, రాచర్ల గణేష్, బండి శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు సట్ల సంతోష్, రాయబారపు కిరణ్, వీరన్న, మాయ తిరుపతి, వనం నరసయ్య, రావుల శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య, సామ్యూల్, బీరం శ్రీనివాస్, రాజేష్, మెండ భాస్కర్, రాజయ్య, లింగయ్య, సాగర్, నవీన్, మహేష్, శ్రీనివాస్, అనిల్ లు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి నివాళులర్పించిన మాజీ జడ్పిటిసి బానోతు కొండ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో రంజాన్ పండగ రోజున ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన తండ్రి కొడుకుల మృతదేహాలకు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మంగళవారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ.... రంజాన్ పండుగ అంటే ముస్లిమ్స్ కు ఎంతో పవిత్రమైన పర్వదినం అని అలాంటి పర్వదినం రోజున ఒకే కుటుంబంలో తండ్రి పటాన్ యూసుఫ్ ఖాన్ మరియు కొడుకు పఠాన్ కరిముల్లా ఖాన్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందటం ఆ కుటుంబానికి తీరనిలోటని ఒకే కుటుంబంలో ఒకేసారి ఇద్దరు చనిపోతే ఆ కుటుంబంలో ఎంత విషాదం ఉంటుందో ఆ బాధను ఎవరు తీర్చలేరని , చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఆయన కోరారు.

### బోనకల్ గ్రామానికి చెందిన మల్లెల కృష్ణ పార్థివ దేహానికి నివాళులు

బోనకల్ గ్రామంలో అనారోగ్య కారణంగా అకాలంగా మల్లెల కృష్ణ (38) మృతి చెందడంతో వారి పార్థివ దేహాన్ని సందర్శించి మాజీ జడ్పిటిసి బానోతు కొండ నివాళులర్పించారు. .. నివాళులు అర్పించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ ఎంపీటీసీ గుగులోతు రమేష్ , ఆలపాడు గ్రామ మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, చాందుసాహెబ్, నాగుల్ మేరా, దస్తగిరి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి తేలూరి రమేష్, షేక్ నాగులు మీరా, మంద నాగరాజు, ముత్తారపు నాగరాజు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు

### వట్టి కొండ రామకృష్ణ. వంగల రామారావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా తెల్ల కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి రావినూతల బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వట్టి కొండ రామకృష్ణ,వంగల రామారావు, ప్రారంభించారు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రారంభించారు, అనంతరం మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రామకృష్ణ, వంగల రామారావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఎన్ని కష్టాలు ఎదురొచ్చిన పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ అందులో భాగంగా సన్నబియ్యాన్ని పథకాన్ని ప్రారంభించడం పేద ప్రజలకు చాలా ఆనందంగా ఉందన్నారు ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా క్రమం తప్పకుండా అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గంగసాని రామారావు, రావినూతల ఉపాధ్యక్షులు బంధంసైదులు, చేబ్రోలు మల్లికార్జున రావు, టిడిపి మండల అధ్యక్షులు రావట్ల సత్యనారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బద్రు నాయక్, ఎస్ కే జమాలుద్దీన్, ఎస్ కే జానీ, సిపిఎం పార్టీ నాయకులు గుగులోతు పంతు, ఆయా గ్రామాలకు చెందిన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికులకు మెరుగైన సేవలు అందించేందుకు కమిటీలను నియామకం

### బిఎంఎస్ కమిటీలో సింగరేణి నుండి పలువురికి స్థానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యల సాధన కొరకు, కార్మికులకు మెరుగైన సేవలు అందించేందుకు బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి, జాతీయ సేఫ్టీ కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు పలు విభాగాలకు ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని ఏబికేఎంఎస్ (బిఎంఎస్) ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్ తెలిపారు. ఈ కమిటీలలో సింగరేణి నుండి పలువురికి స్థానం లభించిందని సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్ రాష్ట్ర) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ సమన్వయ కోఆర్డినేషన్ కమిటీ లో సింగరేణి విభాగం హైదరాబాద్ నుండి పులి రాజారెడ్డికి స్థానం లభించగా, సంస్థాగత ఇంట ర్నల్ ఆడిటర్స్ గా సింగరేణి విభాగం హైదరాబాద్ నుండి మండ రమాకాంత్ తో పాటు జమున కలకత్తా నుండి సురేష్ రాథోడ్ లు నియమితులయ్యారు. అధికార ప్రతినిధులుగా (మీడియా ఇంచార్జ్ లుగా) సింగరేణి విభాగం నుండి అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య నియమితులు కాగా నాగపూర్ నుండి జయంత్ అసోల్, రాంచి నుండి అనూప్ సింగ్, తాల్చేర్ నుండి సుదర్శన్ మెహంతి, నాగపూర్ నుండి దీపక్ సింగ్ చౌహాన్, భట్గువ్ నుండి సంజయ్ సింగ్ లు నియమితులయ్యారు. సేఫ్టీ కమిటీ సభ్యులుగా సింగరేణి విభాగం నుండి శ్రీరాంపూర్ ఏరియా సీనియర్ మైనింగ్ సర్దార్ నాతాడి శ్రీధర్ రెడ్డి, ధన్ బాద్ నుండి ఉమేష్ కుమార్ సింగ్, భట్గువ్ నుండి సంజయ్ సింగ్, నాగపూర్ నుండి జయంత్ అసోల్, నైవేలి నుండి సుజిత్ ఝా, భసుంధరా నుండి సుస్మిత పాటిల్, రాజ్ భవనం నుండి అంగద్ ఉపాధ్యాయ, న్యాయ విభాగం ఇంచార్జ్ లుగా సింగరేణి విభాగం హైదరాబాద్ నుండి పులి రాజారెడ్డి, సింగరేణి కొత్తగూడెం నుండి పి మాధవ నాయక్, ఉమ్ రెడ్ నుండి ఆనంద్ ప్రతాప్ సింహ్, భసుంధరా నుండి సుస్మిత పాటిల్, చంద్రపూర్ నుండి దిలీప్ సత్ పుతె, ఫార్మసి విభాగం ఇంచార్జ్ లుగా సింగరేణి విభాగం కొత్తగూడెం నుండి పి మాధవ నాయక్, సింగ్రోలి నుండి రాజ్ కుమార్ సింగ్, సానర్ నుండి అక్షర కరే మోర్, పెన్షన్ విభాగం ఇంచార్జ్ లుగా సింగరేణి విభాగం హైదరాబాద్ నుండి మండ రమాకాంత్, బిస్రాంపూర్ నుండి మజ్రుల్ హక్ అన్సారి, తాల్చేర్ నుండి అరుణ్ ప్రధాన్, కన్హన్ నుండి నారాయణరావు శరత్కార్, దొరి రవీంద్ర మిశ్రాలు నియమితులయ్యారని తెలిపారు.

## నేడు ముష్టికుంట్ల ఫిడర్ పరిదిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

నేడు మండల పరిధిలోని ముష్టికుంట్ల ఫీడర్ పరిధిలోని 11కెవి లైన్ మరమ్మత్తుల నిర్వహణ ఉన్నందువల్లన చిరునోములచొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల. గ్రామల్లో నేడు ఉదయం 08:30 నుండి మధ్యాహ్నం 12:00గంటల వరకు విద్యుత్ సరఫర నిలిపివేనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ. టీ.మనోహర్ తెలియజేశారు.

## సన్న బియ్యం పంపిణీ

### ప్రారంభించిన డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్నగూడూర్ మండలం కేంద్రాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్ ముదిరాజ్ ప్రారంభించారు.లిఈ సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు. లిఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. అలాగే నియోజకవర్గ ప్రజలు,మండల ప్రజలు స్థానికఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు పేదలు దొడ్డు బియ్యం తినలేరు పీడీఎస్ బియ్యాన్నిమిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంటప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతోలిసన్నబియ్యంప్రజలకు పంపిణీ ప్రారంభించడం జరిగిందని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుదగాని నాగేష్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న మైనారిటీ సెల్ అధ్యక్షులు జంగిర్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శేఖర్ ,దొంగరి నర్సయ్య, టీజేఎస్ మండల అధ్యక్షులు గాడిపల్లి అనిల్, ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్ గ్రామ ప్రజలు పెద్దఎత్తున మహిళలు, డీలర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ వర్కర్స్ యూనియన్ 2వ మహా సభను జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ 2వ మహా సభ ను జయప్రదం చేయండి. 5న నారాయణపేట జిల్లాలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ 2వ మహా సభ ను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు అమార్లపూడి.అప్పారావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాగులవంచ లో మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద యెత్తున తరలి రావాలని కోరారు...ఈ మహా సభ లో పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ,భవిష్యత్ కార్యాచరణ, నూతన కమిటీ ఎన్నిక ప్రధాన అజెండా గా వుంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు దేశబోయిన కొండలు, కంభంపద్మ, కందిమళ్ళబుచ్చిబాబు, భహాటం ఫణిరాజు, తురకవెంకటేశ్వర్లు, ఓర్సుపుష్ప పాల్గొన్నారు.

## మసీదులో రంజాన్ ప్రార్థనలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలో పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగినాయి .నాగులవంచ గ్రామంలో జరిగిన రంజాన్ వేడుకలలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు మసీదులో ప్రార్థన నిర్వహించారు. గత 30 రోజులుగా ఉపవాస దీక్షను విరమించిన అనంతరం ముస్లిం సోదరులు గ్రామాల్లో ఉన్న తోటి మిత్రులకు సేమియాలు పంపిణీ చేశారు.



# తెలుగువారి ప్రాచీన నృత్యం కూచిపూడి

- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
- కళా వైభవాన్ని చాటిన జిల్లా కూచిపూడి కళాకారులు
- తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలుగువారి ప్రాచీన నృత్యం కూచిపూడి అని, కళలను ప్రోత్సహించి, ప్రేరణ కలిగించాల్సిన అవసరం ఉందని జిల్లాలోని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పద్మావతి గార్డెన్లో టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్, సమిష్టి చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కూచిపూడి కళావైభవం పేరిట లార్జెస్ట్ కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. తొమ్మిది నిమిషాల పాటు కళాకారులు నృత్యం చేస్తూ, వీక్షకులను అలరించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏకకాలంలో 400 మంది కళాకారులు కూచిపూడి నృత్యం చేసి, కళా వైభవాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ కల్చరల్ అకాడమీ అధ్యక్షులు సునార్కర్ రాంబాబు, గురువు, కేంద్ర సంగీత సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వేదాంతం రామలింగ శాస్త్రి, నాట్య విశారద మాచిరాజు రాజేష్ కుమార్ ల ఆధ్వర్యంలో కళాకారులు ఏకకాలంలో నృత్యం చేసి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వహకులు ధృవీకరణ పత్రాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షుడు, సలహాదారుడు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, దుర్గం రాజేష్ నేతకాని లు మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలోనే కళలను ప్రోత్సహించే సంఘాలు ఉండాలని తెలిపారు. తెలంగాణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్వాల సమ్మయ్య యాదవ్, జనసేన పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ మాయా రమేష్ లు మాట్లాడుతూ, కూచిపూడి నృత్యం తెలుగు వారికి ఎంతో ఇష్టమైనదని తెలిపారు. మంచిర్యాలలో కూచిపూడి నృత్య రూపకం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నృత్య గురువులు, టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సలహాదారులు మడ్డి వేణుగోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు గడ్డం మానస, కార్యదర్శి సాయి లు పాల్గొన్నారు.





since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సన్న బియ్యంతో కడుపు నిండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

పౌరసరఫరాల శాఖ తెలంగాణ ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవంకి ముఖ్యఅతిథిగా హాజరై, కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలాజీనగర్, అల్లాపూర్ డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఎండి మొయినుద్దీన్ ఆధ్వర్యంలో పలు రేషన్ షాప్ లలో తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రాష్టంలోని ప్రతి నిరుపేద కుటుంబ కడుపునింపాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుంది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. సన్న బియ్యం అంటే కేవలం ధనవంతుల తినే ఆహారం గా వుండే, పేదవాడికి అందని ద్రాక్షగా ఉన్న సన్నబియ్యం. అన్నం అంటే పేదలు కేవలం పండుగల సమయంలో తినే రోజులు పోయాయి, నేడు ప్రతి గృహంలో సన్నబియ్యం. ఇది పేదల పక్షం, సంక్షేమ ప్రభుత్వ విజయం. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్టంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్టాన్ని అప్పుల రాష్తంగా చేసినప్పటికీ, గడిచిన 10ఏళ్లలో విధ్వంసం సృష్టించినప్పటికీ అన్నింటిని అదిగమించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. మంచి పని చేస్తే మమ్మల్ని అభినందించాల్సింది పోయి, బీజేపీ కోడి గుడ్డు మీద ఈకలు పీకే రాజకీయం మొదలుపెట్టింది అన్నారు. పండుగ రోజు కూడా పచ్చి అబద్దాలతో బీజేపీ కి చెందిన కేంద్రమంత్రి ఒక్కరు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించారు. రేషన్ షాపులో మోదీ ఫోటో పెట్టాలని అయన వితండవాదం చేస్తున్నారు. బీజేపీ భాగస్వామిగా ఉన్న పక్క రాష్టంలో కేవలం ముఖ్య మంత్రి ఫోటో ఉంది కానీ ప్రధాన మంత్రి మోదీ లేదనే విషయం తెలియనిది కాదు, మరి



తెలంగాణాలో మోదీ ఫోటో ఎందుకు పెట్టాలో వారే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ పథకాల ద్వారా ప్రజలకు చేరువ అయితే తమ పార్టీని ప్రజలు దూరంగా పెడతారని బీజేపీ వారు భావించడం వల్లనే ఇలాంటి అర్థం పర్థం లేని డిమాండ్లతో ప్రజల దృష్టి మల్లించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా తెలంగాణాలో ఉన్న ప్రతి పేద ఇంటికి నెల నెలా సన్న బియ్యం అందించే యజ్ఞానికి సబ్బండ వర్గాలు సహకరిస్తాయని, ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను ప్రజలే తిప్పికొడతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ ఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, భారతమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, సాధు ప్రతాప్ రెడ్డి, రంగారావు, సుంకన్న, మస్తాన్ రెడ్డి, జమీర్ సాహెబ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప, బండి సుధ, అబ్దుల్లా, రవి ముదిరాజ్, గిరిధర్, సురేందర్, నందు సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## మున్సిపల్ పరిధిలో సన్న బియ్యం పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లి ఆరవ వార్డులో సన్నబియ్యం పథకం ముఖ్యమంత్రి ఆదేశాలకు మేరకు పంపిణి పథకాన్నీ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తున్నందున లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్, మామిండ్ల హన్మాండ్లు, కొత్తూరీ సాయిలు, పాల్వంచ దేవేందర్, కే స్వామి రాజ్, బోడుదారి గంగాధర్, మామిండ్ల నర్సింలు, నాగరాజు, మామిండ్ల నర్సింలు, ఆకుల భాస్కర్, మాసుల విట్టల్, డీలర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో మంగళవారం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగం లో నగదు కార్యాలయం నందు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం జి దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరై, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సర 2025-26 పురస్కరించుకొని లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ఈ సంవత్సరం సైతం యాజమాన్యం నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను సాధించి, ఏరియా లాభాల బాటలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డిజిఎం ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, ఏరియా రక్షణాధికారి ఎం రవీందర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగం అధికారులు, సిబ్బంది, జిఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్బంధం అక్రమం

### రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కాంగ్రెస్ పాలనలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ, రైతు సంఘం నాయకులను నిర్బంధాలకు గురి చేయడం అక్రమం అని, వెంటనే పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన సిపిఐ, రైతు సంఘం నాయకులను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. హెచ్సియు భూములు లీజుకి ఇవ్వడాన్ని విరమించుకొని, ఆ భూమిని యూనివర్సిటీ పేరున రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో భూములు ఉన్నప్పటికీ కేవలం కేంద్ర యూనివర్సిటీ భూముల పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్ను పడడం దారుణమని తెలిపారు. యూనివర్సిటీలను అభివృద్ధి చేయకపోగా, భవిష్యత్ తరాల విద్యార్థులు భరోసా కోల్పోయే విధంగా ఉన్న ముఖ్యమంత్రి తీరు హర్షనీయం కాదన్నారు. హెచ్సియు భూములను కార్పొరేట్ వ్యవస్థలకు లీజుకి ఇవ్వడం కోసం ప్రయత్నాలు చేసిన తీరు దారుణమని, విద్య వ్యవస్థను ఎప్పటికప్పుడు భ్రష్టు పట్టించే విధంగా ప్రవర్తించే తీరుతో విద్యార్థులను అనేక ఇబ్బందులు పాలు చేసిందని తెలిపారు. దీంతో ఎంతమంది ఉన్నతమైన యువతను తయారు చేసేటటువంటి సెంట్రల్ యూనివర్సిటీ నేడు పోలీస్ బలగాలతో నిండిపోయి, పోలీసుల ఆధీనంలోకి యూనివర్సిటీ వెళ్లిపోయిందన్నారు. తక్షణమే పోలీస్ బలగాలను వెనక్కి వెళ్లేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్పొరేట్ వ్యవస్థకు భూములను లీజుకి ఇవ్వాలనే ముఖ్యమంత్రి తన ఆలోచన విరమించుకొని, భూములను తక్షణమే యూనివర్సిటీ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించాలని, అప్పుడే భవిష్యత్తులో యూనివర్సిటీ భూములకు ఎలాంటి ఇబ్బందులు రావని తెలిపారు. లేనిపక్షంలో ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు.

## గౌరారం కలాన్‌లో సన్న బియ్యం పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలం లోని గౌరారం కలాన్ లో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు గౌరారం కలాన్ లో సన్న బియ్యం పంపిణి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎం. లక్ష్మణ్, గ్రామ అధ్యక్షులు సంగమేష్,ఎం. రామ్,యూత్ అధ్యక్షులు బాలు, గాజుల రాములు, ఇస్మాయిల్, బాబా, అహ్మద్, గంగారాం, అనిల్, హనుమండ్లు, తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలం లోని కయతి తాండ గ్రామ పంచాయతీ పరిధిలో పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణన పనులను గ్రామ నాయకులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆదేశాల మేరకే సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీసర్పంచ్ బామన్ గంగాధర్ , మాజీ ఉపసర్పంచ్ గబ్బర్ సింగ్, బామన్ సురేష్, రమేష్, దౌలత్ రామ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం.. : వి.జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని, నల్లగండ్ల గ్రామంలోని రేషన్ దుకాణం నందు పేదలకు పంపిణీ చేసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్.. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని..ఈ పథకం ద్వారా



తెలంగాణలో 89.95 లక్షల రేషన్ కార్డుదారులకు,2.81 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ది చేకూరుతుంది. రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందన్నారు. ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని.ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ.2,800 కోట్ల కేటాయించిందని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం,ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కిరణ్,కుమార్,ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడానికి బిఆర్ఎస్ బీజేపీ కుట్రలు

- అంగులం భూమి కూడా హెచ్సియూ ది లేదు
- 400 వందల ఎకరాలు ప్రభుత్వానిదే
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ప్రస్తుతం వివాదాలు నెలకున్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్ సియూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీని పై అప్పటి రిజిస్టర్ సంతకం చేసారని తెలిపారు. కంచ గచ్చిబౌలిలో వేలానికి ప్రతిపాదించిన 400 ఎకరాల్లో ఒక్క అంగుళం భూమి కూడా హైద్రాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం (హెచ్ సియూ) భూమి లేదని, ఆ భూమిపై యాజమాన్య హక్కు తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, సుప్రీంలో కేసు గెలిచి రేవంత్ సర్కారు ఇది తెలంగాణ సంపద అని ఆర్డర్ తేగానే ఆర్తనాదాలు, ఆహాకారాలు మొదలయ్యాయి. కొంత మంది రాజకీయ నాయకులు వారి స్వప్రయోజనాల కోసం, స్థిరాస్తి వ్యాపారాల ప్రయోజనాల కోసం విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజా అవసరాల కోసం కేటాయిస్తామంటే ఓర్చుకోలేకపోతున్నారు. కేటీర్ కి అస్సలు భూముల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ధరణి




పేరుతో దొంగ పత్రాలు సృష్టించి, లక్షల ఎకరాల భూములు ఆక్రమించుకొని అమ్ముకున్నారు. 19ఏళ్లుగా భూములు వివాదంలో ఉన్నందున చెట్లు పెరిగాయి, అటవీ భూములంటూ తప్పుదారి పట్టిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. విద్యార్థులను రెచ్చగొడుతున్నారు, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కూడా గమనించాలని మీరు యూనివర్సిటీలో చదువుకోవాలి మనకు కష్టం వచ్చినపుడు, మనకు సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వాన్ని నిలదీయాలని మేమంతా కూడా విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చాము అని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో 10 సంవత్సరాల ఆర్థిక విధ్వంశాన్ని చక్కదిద్దుతూ విజ్ఞతతో ముందడుగు వేస్తుంది అన్నారు.

## కొండాపూర్ లో సన్న బియ్యం పంపిణి

### తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ..



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి


ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండలం లోని కొండాపూర్ గ్రామం లో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినా తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ దశరత్ నాయక్ మరియు మండల యూత్ అధ్యక్షులు బుర్ర రామకృష్ణ గౌడ్, గ్రామ అధ్యక్షులు బెస్త కాశీరం, నాగయ్య,రాజులు,చంద్రం, సిద్దు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఇవ్వటం దేశ చరిత్ర లోనే మొదటి సరిగా ఈ పథకానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్, గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కోట గల్లి ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొ లు వుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .అమ్మవారి భక్తుడు గొల్లవాని -సాయిలు వారి ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. అంతకుముందు అమ్మవారి మూలవిరట్టుకు జలాభిషేకం, పంచామృతాభిషేకం చేపట్టి సుందరంగా అలంకరించారు. అనంతరం ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి హారతులు, ఇచ్చారు. కాలనీ మహిళలతో సామూహిక కుంకుమార్చన చేపట్టారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు అన్న ప్రసాద వితరణ దాతకు పూలమాల, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్ అధ్యక్షుడు ఉప్పరి లింగం ప్రతినిధులు కాశీనాథ్ శ్రీనివాస్ నరేష్ తోపాటు కాలనీవాసులు అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణం, గ్రామీణ మండల పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , పలు రేషన్ షాప్ ల వద్ద తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు .పాత బాన్సువాడలోని రేషన్ షాప్ నం.26,27, 28 వద్ద బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు గ్రామంలో రేషన్ షాప్ నం.10 వద్ద కార్డుదారులకు సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు.అనంతరం బాన్సువాడ పిఎసి ఎస్ పరిధిలోని కొల్లూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి , డీఎస్ ఓ మల్లికార్జున్ , బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
02-04-2025
7

### టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు

# కరాటే బ్లాక్ బెల్ట్ డాన్ 7 ప్రధానం

**ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నుంచి సర్టిఫికేట్ అందజేత**

**వై ఎమ్ సీ ఏ లో 3 గంటల పాటు జరిగిన పరీక్షలో నెగ్గిన మహేష్ గౌడ్**

**గ్రాండ్ మాస్టర్ చేతుల మీదుగా బెల్ట్ ప్రధానోత్సవం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





నిజామాబాద్ జిల్లా చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఒకినావా కరాటే లో సెవెంత్ డాన్ బ్లాక్ బెల్ట్ ను సొంతం చేసుకున్నారు. ఒకవైపు ఎడతెరపి లేని రాజకీయాలు. అటు అధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా రాజకీయ పనులు.. మరోవైపు అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్సీగా నిరంతరం ప్రజాసేవ.. అయినా కరాటే పై మక్కువ. తన జీవితంలో కరాటే ఒక భాగం.. ఎంత వత్తిడి ఉన్నా కూడా కరాటేకు సమయం కేటాయించే మహేష్ కుమార్ గౌడ్... సమాజంలో క్రీడల పట్ల ఆసక్తి ఉండాలని సూచిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు పిల్లలను ఒక కంప్యూటర్ కిడ్స్ లా తయారు చేస్తూ మానసిక వత్తిడికి గురి చేస్తున్నారని, క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని, శారీరక ఆరోగ్యానికి క్రీడలు, వ్యాయామం ఎంతో అవసరమని ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తను ఎంత బిజీగా ఉన్నప్పటికీ కరాటే కు తప్పకుండా సమయం కేటాయిస్తానని, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా, జాతీయ ఉపాధ్యక్షునిగా కరాటే పోటీల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నానని అన్నారు. ఈ రోజు కరాటే బ్లాక్ బెల్ట్ డాన్ 7 సర్టిఫికెట్ తీసుకోవడం గర్వంగా, సంతోషంగా ఉందని అన్నారు. తాను కరాటే పోటీలలో పలు దేశాలలో పర్యటించానని ఆస్ట్రేలియా, జపాన్, సింగపూర్ తదితర దేశాలలో ప్రాతినిధ్యం వహించాలని తెలుపుతూ ప్రతి ఇంటిలో ఒక క్రీడాకారుడు తప్పకుండా ఉంటారన్నారు. పిల్లలు క్రీడలలో రాణిస్తే అన్ని విధాలుగా మంచిదని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు క్రీడల పట్ల ప్రోత్సహించాలని సూచించారు. అందుకే గత నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ జాతీయ కరాటే పోటీలను నిర్వహించామని అన్నారు. భవిష్యత్ లో 2027లో ఆసియా కరాటే పోటీలు కూడా ఇక్కడే చేస్తామని అన్నారు. అయితే సికింద్రాబాద్ లోని వెస్ట్ మారేడుపల్లిలో టీపీసీసీ అధ్యక్షుడైన మహేష్ కుమార్ గౌడ్ కు ఒకినోవా మార్టియల్ ఆర్ట్స్ అకాడమీ నుంచి బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ ను గ్రాండ్ మాస్టర్ ఎస్. శ్రీనివాసన్, మాస్టర్స్ సంపత్ కుమార్, వసంత కుమార్, మొండయ్య కి బ్లాక్ బెల్ట్ ప్రధానం చేశారు. మూడు ఫోటోలు వాడండి

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం : బండి రమేష్

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తకు ఉండాలి**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టే ఏ పథకమైన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త నాయకుడి పై ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పార్టీకార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య మూసాపేట యాదవ బస్తీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా పని అనుకుంటే సాధించి చూపెడతారని అందుకు నిదర్శనం ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అన్నారు. దేశంలో ముందుగా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈ పథకం ద్వారా లక్షల మంది పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. గతంలో లావు రకం బియ్యం లబ్ధిదారులు అమ్ముకునేవారని ప్రస్తుతం ఈ సన్న బియ్యం పంపిణీ ద్వారా అలాంటి పరిస్థితి ఏర్పడదన్నారు. అదేవిధంగా పేద, వెనుకబడిన యువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాజీవ్ యువశక్తి పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా రూ.50 వేల నుండి నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తారని ఇందులో 75 శాతం సబ్సిడీ ఇవ్వడం ద్వారా యువతకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు ఈ పథకాన్ని ఉపయోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రజలందరూ కార్యకర్తలందరూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి. బండి రమేష్ నాయకత్వం వర్ధిల్లాలి కాంగ్రెస్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు,డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ నరేంద్ర కాలనీలో నీళ్ల కష్టాలు

**పట్టించుకోని అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రం లోని అంబేద్కర్ నరేంద్ర కాలనీ లో ప్రజలు నీళ్లు లేక కష్టాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరాని కాలనీ వాసులు తెలిపారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ సదుపాయం కల్పించినప్పటికీ ప్రతి ఇంటి మంచి నీటి సదుపాయం నల్ల ఉంది. కానీ నీళు రావడం లేదని ఆరోపిస్తున్నారు. గాంధారి మండల కేంద్రం లో ఉన్న నరేంద్ర కాలనీ ప్రజలు నీటి సదుపాయం లేక కష్టాలు పడుతున్నారని కాలనీ వాసులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నీళ్ల సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.

## పెద్దమల్లారెడ్డిలో సన్న బియ్యం పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్




బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం పంపిన కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిక్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, బాగారెడ్డి, సురేందర్ రెడ్డి, వడ్ల శ్రీనివాస్, పిల్లి సంతోష్, వెంకటేశ్వర రెడ్డి, పుట్ట బాలరాజ్, చిన్నోల నర్సింలు, నటలింగం, డాక్టర్ దేవరాజు, మన్నె శ్రీనివాస్, విటల్ రెడ్డి, బుడ్డ శ్రీనివాస్, తూముల నర్సింలు, మంగలి నరసింహులు, నితిన్ రెడ్డి పాల్గొన్నారు

**డ్రైవర్ రాజు యాదవ్‌కు రావలసిన వేతనం ఇప్పించిన**

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



పటాన్ చెరువు నియోజకవర్గంలోని బొల్లారం మున్సిపల్ ఇండస్ట్రీ ఏరియా లో డ్రైవర్ గ రాజు యాదవ్, గత కొన్ని సంవత్సరాలుగా ఓనర్ సురేంద్ర రెడ్డి దగ్గర పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, డ్రైవర్ నీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. డ్రైవర్ రాజు యాదవ్ కి ఒక నెల, వేత్తనం డ్రైవర్ రాజు యాదవ్ కి రావాల్సి ఉండగా అవి ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ ని ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, డ్రైవర్ కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకు న్నారు .ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, ఓనర్ సురేంద్ర రెడ్డి వద్దకు వెళ్లి కార్మికుడు డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ కి ఒక నెల వేతనం ఇప్పించడం జరిగింది... డ్రైవర్ రాజు యాదవ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిరెడ్డిని సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ పర్సనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ పర్సనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిస్టిక్ ప్రెసిడెంట్ కోరువ రమేష్, డిస్ట్రిక్ట్ మాజీ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అడ్వైజర్ బడుగు స్వామి లింబాద్రి ఏకగ్రీవంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్నికైన మామిళ్ల సాయి రెడ్డి, సీనియర్ న్యాయవాదిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం. రాజు, జి. లక్ష్మీనారాయణ, శంకర్, రమేష్, తులసి, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలలో 'రాజీవ్ యువ వికాసం పథకం' దరఖాస్తులు

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధి పొందేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో నేరుగా దరఖాస్తులు అందించవచ్చని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ వర్గాల నిరుద్యోగ యువత ఈ పథకం కింద దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను అన్ని ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను కుల, ఆదాయ ధృవీకరణ, ఆధార్, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, ఫోన్ నెంబర్ ను జత చేసి ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందించాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉండగా, ప్రస్తుతం ఆఫ్ లైన్ విధానంలోనూ నేరుగా దరఖాస్తులు అందించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, సరైన విధంగా దరఖాస్తులు చేసుకునేలా సిబ్బంది సహకారం అందిస్తారని అన్నారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఇప్పటికే ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తులు అందించాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.

## అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభం


**అర్బన్ లో తాహర్ బిన్ హందన్, రూరల్ లో డాక్టర్ భూపతి రెడ్డి ప్రారంభోత్సవాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి లాంచనంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. నిజామాబాద్ నగరంలోని దుబ్బ, కోటగల్లి, అహ్మద్ పురా కాలనీ లలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ.., ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, స్థానిక అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## వేసవి కాలంలో దొంగతనల నివారణకు పలు సూచనలు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు వేసవికాలం దొంగతనల నివారణ గురుంచి ఎస్. ఐ ఆంజనేయులు పలు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనలకు పాల్పడుతున్నరాని తెలిపారు. ఊరికి వెళ్లిన కుటుంబాలు, తాళాలు వేసిన ఇండ్ల ను టార్గెట్ చేసి దొంగతనలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఆరుబయట పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను, దొడ్ల లో ఉన్న పశువులను, గొర్రెలను, మేకల ను, బావుల వద్ద ఉన్న మోటార్లను, ట్రాక్టర్ బ్యాటరీస్ లను, కాపర్ వైర్లను, బస్ స్టాప్ లో, బస్సులో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్నారని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వేసవి కాలం ప్రారంభం అవుతుంది కావున మేడ మీద పడుకున్న, ఆరు బయట పడుకున్న ఇంట్లో ఉన్న వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మీరు తళం వేసి ఊరికి వెళ్ళేటప్పుడు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందివ్వాలి కోరారు.ఎవరైనా అనుమస్పందగా తిరుగుతే, అపరిచిత వ్యక్తులు కంట పడిన సమాచారం ఇవ్వాలని కోరారు. అపరిచిత ఫోన్ నెంబర్ నుండి ఫోన్ వచ్చిన( ఓటీపీ ) చెప్పావద్దని తెలిపారు. అలా చెబితే మీ అకౌంట్ లో ఉన్న డబ్బులు పోతాయని తెలిపారు. ఎలాంటి అనుమానం కల్గిన నిర్భయంగా స్థానిక పోలీస్ లకు సంప్రదించాలని కోరారు.

## ప్రతీ నెల 8248 మెట్రిక్ టన్నుల పైచిలుకు సన్న బియ్యం పంపిణీ

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



నిరుపేద కుటుంబాలకు కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు జిల్లా వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. జిల్లాలో ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మందికి ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. జిల్లాలో 3,80,222 కుటుంబాలు ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటి పరిధిలోని 12,50,996 మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 7505.856 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అంత్యోదయ కార్డులు 20,916 ఉండగా, వాటి పరిధిలోని 57,997 మందికి 732.060 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం అందిస్తున్నామని అన్నారు. అన్నపూర్ణ కార్డులు 1016 ఉండగా, 1039 మందికి 10.160 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతీ నెల పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గల 759 ప్రజా పంపిణీ కేంద్రాల (రేషన్ దుకాణాల) ద్వారా కార్డుదారులందరికీ నిర్దేశిత కోటా మేరకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 02-04-2025


## వైభవంగా విగ్రహాల ప్రాణ ప్రతిష్ట ఉత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



హరే కృష్ణ ప్రభు దండావత్ ప్రణామం ఇస్కాన్ కంటేశ్వర్ ఇందూర్ నగరంలో శ్రీ శ్రీ దయాల్ నీతాయి గౌరంగా విగ్రహాల ప్రాణప్రతిష్ట ఉత్సవం జరిగింది. ఇందులో పాల్గొన్న ముఖ్య అతిథులు పరమ పూజ్యనీయ ప్రణవానంద దాస్, పరమ పూజనీయ ప్రేమ్ నర్తన దాస్ ప్రభు వీరు భగవంతుని ప్రేమ స్వరూపాన్ని వివరించారు. స్వయంగా భగవంతుడే మన ఇందూరు నగరానికి వచ్చి హరినామ సంకీర్తన ప్రతి ఒక్కరికి అందజేయాలని ప్రేమతో వచ్చారని ప్రభువు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్క భక్తులకు రామానందరాయ (ఇస్కాన్ కంటేశ్వర్ అధ్యక్షులు) ప్రభుజి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాస్టర్స్ అథ్లెటిక్స్ విజేతలను అభినందించిన ఎమ్మెల్యే ధన్పాల్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాకు చెందిన మాస్టర్స్ అథ్లెట్ లను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త అభినందించారు. ఈ సంవత్సరం హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించిన జిల్లా మాస్టర్స్ వివిధ అంశాలలో మహిళ పురుషుల విభాగంలో తమదైన శైలిలో ప్రతిభను ప్రదర్శించి మెడల్స్ సాధించారు. దీంతో జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికై ఇటీవల కేరళ రాష్ట్రంలోని త్రిశూర్ జిల్లాలో జరిగిన 6వ జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో ప్రాతినిధ్యం వహించారు. ఈ పోటీల్లో సైతం జిల్లా అథ్లెట్లు అద్భుత ప్రతిభను ప్రదర్శించి 20 కి పైగా మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శీను నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా మాస్టర్స్ ప్రతిభను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. వయసు మీరినప్పటికీ అథ్లెటిక్స్ లో ప్రాతినిధ్యం వహించడమే కాకుండా మెడల్స్ సాధించడం గర్వంగా ఉందన్నారు. వీరిని ప్రోత్సహిస్తున్న జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యులను అభినందించారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన విద్యుత్ శాఖ ఉద్యోగుల్లో వాగ్మారే దినేష్, అశ్లీ గోపి, ఉత్తం తోపాటు జిల్లా రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించిన నరసయ్య, రఘువీర్, అశోక్ కాప్లే, హంసజీరావు జయపాల్, గణేష్, సుమన్, అనురాధ, రేఖా రాణి, విజయలక్ష్మి, పల్లవి, ప్రతిభ, పద్మ తదితరులను ఎమ్మెల్యే చేతుల మీదుగా మెడల్స్ బహూకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోపి, నిర్వహణ కార్యదర్శి కె. వి. కిరణ్ కుమార్, కోశాధికారి నీతారెడ్డి, నిర్వహణ కమిటీ సభ్యులు దశరథ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న సమయంలో మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడిన పోతంగల్ గ్రామానికి చెందిన సోన్నాయి మారుతి ని మంగళవారం బోధన్ కోర్టులో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరుపరచగా రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని పట్టణ సిఐ వెంకటనారాయణ తెలిపారు. బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన, మద్యం త్రాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు

## ఆహ్లాదం కోసం సరికొత్త విధానాలు అందుబాటులోకి తేవడం సౌకర్యవంతం

### ఆర్ ఎం ఎంటర్టైన్మెంట్ ను ప్రారంభించిన నూడా చైర్మన్ కేశ వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అభివృద్ధి చెందుతున్న దేశంలో నిజామాబాద్ నగరంలో సైతం ప్రజల ఆహ్లాదం కోసం సరికొత్త విధానాలను అందుబాటులోకి తెచ్చి సౌకర్యాలను కల్పించడం అభినందనీయమని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు అన్నారు. నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్ లో ఆర్ ఎం టర్టైన్మెంట్ మినీ థియేటర్ డాల్బీ ఆటోమ్స్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ.. యువత మంచి ఆలోచనలతో ఉపాధితో పాటు ఆర్థిక అభివృద్ధిలో మార్గాన్ని వివిధ రంగాల ద్వారా ఉపయోగించుకోవచ్చని అన్నారు. ప్రవేట్ హోమ్ థియేటర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా యజమానులు రవి, చరణ్ అందుబాటులోకి తేవడం చాలా గర్వకారణమని అన్నారు. ఈ మినీ హోమ్ థియేటర్లో చిన్న చిన్న బర్తే పార్టీలు, వెడ్డింగ్ అనివర్సరీల వంటి వేడుకలు, తదితర సెలబ్రేషన్స్ నిర్వహించుకునేందుకు మంచి వాతావరణంతో యాజమాన్యం కల్పించడం శుభ పరిణామం అని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో యువత కోసం యువ వికాస్ అనే పథకం ద్వారా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు యువకులకు మంచి ఆలోచనలు కలిగి ఉన్నవారికి ఉపాధి అవకాశాల కోసం ఇదొక మంచి మార్గమని తెలిపారు. ఈ సందర్భంగా మినీ హోమ్ థియేటర్ నిర్వాహకులు కే. చరణ్, రవిలను ఆయన అభినందించారు. అందరూ స్వయంకృషితో పనిచేస్తూ ముందుకు వెళితే మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా ప్రజలకు అందుబాటులో ఈ మినీ హోమ్ థియేటర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. చిన్నచిన్న ఫంక్షన్స్ చేసుకోవాలనుకునే వారికి మూడు గంటల సమయం ఉంటుందని తెలిపారు. అతి తక్కువ ధరలలో అన్ని సౌకర్యాలతో అందుబాటులో ఉంచామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేష్, లక్ష్మణ్, పార్థసారథి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆర్ ఎం ఎంటర్టైన్మెంట్స్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 24 సంవత్సరాలు దేశ సేవలు అందించిన శాంసన్

### విరమణ పొందిన స్నేహితునికి ఆత్మీయ స్వాగతం, భారీ ర్యాలీ, ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





దేశ సేవలో 24 సంవత్సరాలు కర్తవ్య బాధ్యతలను నిర్వర్తించి విరమణ పొందిన సందర్భంగా తోటి చిన్ననాటి స్నేహితులు అంతా కలిసి భారత సైనికుడు ఎం. శాంసన్ కు ఘన స్వాగతం పలికారు. చిన్ననాటి మిత్రుడు శాంసన్ ఆర్మీలో దేశ సరిహద్దులో తన అమూల్యమైన సేవలను అందించి 24 సంవత్సరాలు పూర్తిచేసుకుని ఉద్యోగ విరమణ చేసి వచ్చిన సందర్భంగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద చిన్ననాటి మిత్రులంతా ఆయనకు స్వాగత సంబరాలు చేశారు. రైల్వే స్టేషన్ నుంచి గూపన్పల్లిలోని దీపక్ గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు మిత్రునికీ ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. చిన్ననాటి పాఠశాల లో చదువుకున్న మిత్రులందరికీ దంపతులకు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్పొరేటర్ న్యాలం రాజు, బుస్సాపూర్ శంకర్, చెంద్రశేఖర్, ప్రసన, స్పాట్సన్ హరి, న్యాలం కిషన్, జస్వంత్ రావు, శ్రీనివాస్, శేఖర్ స్వప్న, చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

## శ్రీ సంతోషి మాత ఆలయ ప్రతిష్టాపనకు జిల్లా జడ్జికి ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని హమాల్వాడిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సంతోషిమాత సాయి బాబా ఆలయ పునః ప్రతిష్టాపన మహోత్సవానికి జిల్లా జడ్జి సునీత కుంచాలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తో కలిసి శ్రీ సంతోషిమాత సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు పార్శి కాశీనాథ్ గుప్తా జిల్లా జడ్జి కార్యాలయంలో ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పటేవార్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ జిల్లా మురళి అనారోగ్యంతో కన్నుమూత..

### కార్మిక నాయకుడికి నివాళి - సంతాపం

### సిపిఐ (ఎం - ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ నిజామాబాద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సిపిఐ (ఎం - ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు నిజామాబాద్ డివిజన్ కమిటీ సభ్యు లు, ఐఎఫ్టియు అనుబంధ బి ఓ సి రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ జెల్ల మురళి అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా ఆయనకు సిపిఐ (ఎం - ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కమిటీ నివాళి అర్పించి, సంతాపాన్ని తెలియజేశారు. కామ్రేడ్ జెల్ల మురళి గత 45 ఏళ్లుగా కమ్యూనిస్టు ఉద్యమంలో అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించాడు. ముఖ్యంగా నిజామాబాద్ పట్టణంలో ప్రింటింగ్ ప్రెస్, బీడీ కార్మికులుగా పనిచేస్తున్న కార్మిక వర్గానికి నాగారంలోని భారతిరాని కాలనీలో ఎంతోమందికి ఇళ్ల పట్టాలు ఇప్పిచ్చిన చరిత్ర జెల్ల మురళిది అని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా ఈ జిల్లాలో ప్రింటింగ్ ప్రెస్ కార్మిక సంఘం ఏర్పాటులో ప్రెస్ కార్మికుల హక్కుల సాధనలో మురళి పోరాటం మరువలేనిదని అన్నారు. అదేవిధంగా నిజామాబాద్ నగరంలో శ్రామిక నగర్ ఇండ్ల స్థలాల కోసం, ద్వారక నగర్ గుడిసె వాసుల కోసం ఉద్యమించి ఇండ్ల పట్టల కోసం జరిగిన పోరాటంలో ఆయన ముందున్నాడు పట్టాల సాధనలో ముందున్నారు. నగర ప్రజలతో అన్ని వర్గాల వారితో మమేకమైతు వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం కోసం కృషి చేశారు. సదా సీదాగా సైకిల్ మీదే జీవితానంతం ఆయన ప్రయాణం చేశాడని, బ్రతికినన్నాళ్ళు ఆదర్శంగా నిలబడ్డ వ్యక్తీ అని కొనియాడారు. ఆయన భౌతిక కాయానికి న్యూడెమోక్రసీ జిల్లా, డివిజన్, ప్రజాసంఘాల నాయకులు నివాళి అర్పించి, సంతాపం తెలిపారు.

## యువజన కాంగ్రెస్ అన్ని కార్యక్రమాలు ముందుండాలి

### స్థానికసంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కార్యాచరణ

### జిల్లా ఇన్చార్జులు రంగనాథ్, రామారావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్ లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ అధ్యక్షతన మొదటి జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగిన తరువాత మొదటిసరి నూతన కార్యవర్గ సమావేశం కాంగ్రెస్ భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంఛార్జ్ లు రంగనాథ్, వెంకట రామారావు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పార్టీలో పునాది లాంటిదని పార్టీ తీసుకునే ప్రతి కార్యక్రమంలో ముందుండాలని పిలుపునిచ్చా. వచ్చే స్థానికసంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇవ్వాలని తీర్మానం చేసారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా ఉన్నప్పుడే గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ మనుగడ కొనసాగుతుందని, పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేస్తున్న అభివృద్ధి పనులను అమలు చేస్తున్న పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకొరకు కృషిచేయాలని వారు తెలిపారు. పార్టీ చేపడుతున్న జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శులు విక్కీ యాదవ్, నరాల నీహార్, జిల్లా ఉపాధ్యక్షులు అనుపాల్ కిరణ్, ప్రధానకార్యదర్శులు నరేందర్ గౌడ్,ఆదిత్య పాటిల్, ఇర్ఫాన్, రాజు గౌడ్, రాషేద్, ముద్దసిర్ నియోజికవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## వినియోగదారుల రాష్ట్ర కమిటీ ఏర్పాటు

### రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా వాసి సందు ప్రవీణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సీసీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీలో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సందు ప్రవీణ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా వినియోగదారుల సమస్యల పట్ల రాష్ట్ర కమిటీ ఏర్పాటుచేసి అందులో రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు డాక్టర్ అనంత్ శర్మ, నేషనల్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్యా, కైలాష్, విఖ్యాత్ సేనాయి, సాంబరాజు చక్రపాణి, మొగిలిచర్ల సుదర్శన్, పెందుట అనిల్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సాధన సచ్ఛన్న సంస్థ ఆధ్వర్యంలో అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కో ఆర్డినేటర్ మదుసుధన్ అధ్యక్షతన గంగా పుత్ర సంఘంలో అవగాహన కార్యక్రమం జరిగింది. బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన, బాల బాలికల అక్రమ రవాణా, బాల బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలన వంటి వాటిపైన ఎదుర్కొంటున్న సమస్యల పై జరిగింది. ముఖ్యఅతిథిగా గంగపుత్ర సంఘం పల్లి కొండ అన్నయ్య మాట్లాడుతూ... సాధన స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటుంది తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కలిగి ఉండాలి తెలిపారు. చరణ్ సింగ్ మాట్లాడుతూ.. బాల్యవివాహాలు లేని జిల్లా మండలంగా తీర్చిదిద్దుటకు వ్యవస్థగా ఏర్పడి కలిసి పని చేయాలని తెలిపారు. బీసీటియు వినోద్ మాట్లాడుతూ... చట్టలపై అవగాహనా పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమనికి నవిపెట్ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ చరణ్ సింగ్, బింగల్ సి ఎస్ ఎం నిరీక్షణ, నగరంలోని అన్ని స్థానిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ సీఈవో, డిఆర్డిఏ పిడి సాయి గౌడును సన్మానించిన టీజీవో సంఘం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జెడ్పి సీఈవో, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాయ గౌడ్ ను నిజామాబాద్ జిల్లా టీజీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జడ్పీ సీఈఓ నిజామాబాద్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ సాయ గౌడ్ ను ఆయన చాంబర్ లో టిజిఓ పక్షాన మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా సంఘాల నిధులు సక్రమంగా వసూలు చేసి ప్రభుత్వానికి అందజేయుటలో రాష్ట్ర స్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు అభినందించారు. ఇందులో భాగంగా సాయ గౌడ్ ను శాలువాతో సన్మానించారు. అదేవిదంగా కార్యాలయంలో గెజిటెడ్ అధికారుల సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఓ అధ్యక్షుడు అలుక కిషన్, టిజిఓ కార్యదర్శీ అమృత్ కుమార్, టిజిఓ కోషాదికారి దేవిసింగ్, జగదీశ్వర్ ఎస్ టి ఓ పాల్గొన్నారు.

## నేడు లోక్‌సభకు వక్ఫ్ బిల్లు

మొదటి పేజీ తరువాయి)..

చేశారు. నాలుగు నుంచి ఆరు గంటలపాటు బిల్లుపై చర్చజరగాలని కొన్నిపార్టీలు సూచించగా, ప్రధాన ప్రతిపక్షాలు 12 గంటలపాటు చర్చకు పట్టుపట్టాయని మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు తెలిపారు. బిల్లు ప్రాముఖ్యం, సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్ ఓం బిర్లా ఈ అంశంపై 8 గంటలపాటు చర్చ జరగాలని నిర్ణయించారు. బీఏసీ సమావేశం నుంచి ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేయడం ఆశ్చర్యం పరచిందని మంత్రి అన్నారు. బుధవారం నాడు ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు బిల్లుపై సభ చర్చిస్తుంది. మంత్రి కిరణ్ రిజిజు బిల్లును ప్రవేశపెట్టి, చర్చించి, ఆమోదించవలసిందిగా సభ్యులను కోరతారు. కొన్ని పార్టీలు గందరగోళం సృష్టించడం ద్వారా చర్చ నుంచి పారి పోతున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
02-04-2025


# జిల్లా కేంద్రంలో స్టేడియం నిర్వహించాలనేదే ఆశయం

- మాస్టర్స్ అథ్లెటిక్స్ లో నేను సైతం ప్రాతినిధ్యం వహిస్తా
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జిల్లాకు చెందిన ఎంతోమంది ఆణిముత్యాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఇందూరు ఖ్యాతిని చాటుతున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని భావి తరాల వారు వివిధ క్రీడా రంగంలో రాణించేందుకు కనీస సౌకర్యాలలో భాగంగా జిల్లా కేంద్రంలో ఒక స్టేడియం నిర్మించాలనేదే తన లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్ బహూకరించిన అనంతరం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కూల్చి వేసిన అనంతరం ఆ మైదానాన్ని ఒక స్టేడియంగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదించానని తెలిపారు. ఈ విషయంలో పలుమార్లు లేఖ అందజేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ఇండోర్ స్టేడియం, మినీ స్టేడియం తో పాటు నాగారంలోని రాజారాం స్టేడియాన్ని క్రికెట్ మైదానంగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించానని తెలిపారు. జిల్లా క్రీడాకారుల, క్రీడాభిమానుల చిరకాల ఆకాంక్ష మేరకు రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో చర్చించి ఈ స్టేడియం నిర్మాణం కోసం తనవంతు బాధ్యతగా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఆయన అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఇందులో భాగంగా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో నడివస్కు నుంచి వృద్ధులైన వారు సైతం రాష్ట్ర జాతీయ స్థాయిలో దూరప్రాంతాలలో వెళ్లి ప్రాతినిధ్యం వహించడం స్ఫూర్తిదాయకం అన్నారు. ఆ స్థాయిలో మెడల్స్ సాధించడం హర్షించదగ్గ విషయమైనప్పటికీ ప్రాతినిధ్యం వహించేందుకు ఉత్సాహాన్ని కనపరచడం గొప్ప విషయం అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు ఇతరులతో ఈ క్రీడారంగంలో పోటీ పడటం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి అనడంలో ఎటువంటి సందేహం లేదని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వీరందరినీ చూస్తుంటే తాను సైతం మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో ఏదైనా ఒక ఈవెంట్లో ప్రాతినిధ్యం వహిస్తానని తన ఉత్సాహాన్ని వ్యక్తపరిచారు. అనంతరం జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శీను నాయక్, గోపి, నిర్వహణ కార్యదర్శి కె.వి. కిరణ్ కుమార్, కోశాధికారి నీతా రెడ్డి, నిర్వహణ కమిటీ సభ్యులు దశరథ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన సంజీవరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ముద్రించబడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను నిజామాబాద్ జిల్లా పేట సంఘం చైర్మన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం చైర్మన్ ఈగ సంజీవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేతులు మీదుగా జిల్లా ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ క్యాలెండర్ ను సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు. వచ్చే సంవత్సరం నుంచి ప్రైవేట్ విద్యాసంస్థ క్రీడాకారుల కోసం టోర్నమెంట్ లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మహమ్మద్ అజ్మత్ ఖాన్, కార్యదర్శి మీసాల ప్రశాంత్ కుమార్, కోశాధికారి మురళి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ వినోద్ రెడ్డి, వినోద్ నాయక్, పాల్గొన్నారు.

# నేడు జానకంపేట్ సొసైటీలో రైతుల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జానకంపేట్ సొసైటీ ఆవరణలో నేడు రైతుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మేరకు బుధవారం ఉదయం10.00 గంటలకు 2025 - రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు విషయమై స్థానిక రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని,ఇందులో ధాన్యం కొనుగోలుపై, పలు అంశాలపై చర్చించడం జరుగుతుందని ఈ సమావేశానికి గ్రామంలో ఉన్న రైతులందరు హాజరుకావాలని కోరారు.

# ఇంచు భూమీ తీసుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)..

భూమిని ప్రజలకు ఆస్తిగా ఇవ్వడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కొన్ని రాజకీయ పార్టీలు వారి మీడియా సంస్థలు, సోషల్ మీడియా ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రులతో సీఎం సమావేశం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క తదితర అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం కమాండ్‌కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం సమావేశమయ్యారు. కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారం నేపథ్యంలో హెచ్‌సీయూలో చెలరేగుతున్న ఆందోళనలు, తాజా పరిణామాలపై చర్చించారు.

## అది ప్రభుత్వ ఆస్తి : శ్రీధర్‌బాబు

కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో చట్టపరంగా గెలవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని పేర్కొన్నారు. వాస్తవం ఇలా ఉంటే తామేదో యూనివర్సిటీ భూమిని లాక్కున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "ఇప్పటి వరకు ఒక్క ఎకరం భూమిపై కూడా యూనివర్సిటీకి చట్టబద్ధ హక్కులు లేవు. ఈ సమస్యను పరిష్కరించాలని యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది ఎప్పటి నుంచో కోరుతున్నారు. కానీ గత బీఆర్‌ఎస్ సర్కార్ అధికారంలో ఉన్నపుడు పట్టించుకోలేదు. ఇప్పుడేమో పని గట్టుకొని మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. వీసీ, రిజిస్ట్రార్‌తో మేం ప్రత్యేకంగా సమావేశమయ్యాం. వారి విజ్ఞప్తి మేరకు మా ప్రభుత్వం యూనివర్సిటీకి నిబంధనల ప్రకారం భూములపై చట్టబద్ధ హక్కులు కల్పించేందుకు చొరవ తీసుకున్నాం. ఇందుకు సంబంధించిన కసరత్తు కొనసాగుతోంది. చట్టబద్ధంగానే ముందుకు వెళ్తాం. తప్పుడు ప్రచారంతో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, పర్యావరణ ప్రేమికులు ఆందోళనకు గురి కావొద్దు" అని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

## పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : భువనగిరి ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ భువనగిరి పట్టణాలలో భువనగిరి ఎమ్మెల్యే కొమ్ము అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈనాడు రాష్ట్ర ప్రజలకు ఉన్నత వర్గాలు తినే సన్నబియాన్ని పంపిణీ చేయాలన్న ఆలోచన చేయలేదని ఆయన విమర్శించారు. అంతేగాక దేశ భవిష్యత్తు సరస్వతి కుసుమాలైన ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైశాఖ పైగా మెస్ చార్జీలు పెంచి చరిత్ర సృష్టించిందన్నారు. యావత్ భారత దేశంలో బియ్యం పంపిణీ కానీ బిజెపి పాలిత రాష్ట్రాలు గాని ఇతరేతర రాష్ట్రాలలో గాని ప్రారంభించలేదని, అయితే తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను ఆధునికరిస్తూ పిల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నియమ నిబంధన మేరకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయడమే గాక సన్న బియ్యం ఉత్పత్తి చేసే రైతులు పండించిన పంట క్వింటాకు రూ.500ల బోనస్ చెల్లిస్తుందని ఆయన వివరించారు. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసే దొడ్డిబియ్యం తీసుకపోయి కిలో పది రూపాయలకు రైస్ మిల్లర్లకు కోళ్ల ఫారాలకు అమ్మే వాళ్ళని, అంతేగాక కొందరు వ్యాపారస్తులు ఈ బియ్యాన్ని రీసైకిల్ చేస్తూ విక్రయించుకునే వాళ్ళని ఆయన నిశితంగా వివరించారు. అయితే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు, పిల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించాలని తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే కుంభం పల్లి వివరించారు. ముందుగా బీబీనగర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న పేదలకు భువనగిరి ఎమ్మెల్యే పంపిణీ చేశారు, తదనంత భువనగిరి పట్టణంలోని సమ చౌరస్తా వద్ద కలిగి ఉన్న ప్రభుత్వ యాదగిరి చౌరాస్తా వద్ద చౌదర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, రాజకీయ నాయకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా రజతోత్సవ సభ

(మొదటి పేజీ తరువాయి)..

డీఎస్ రెడ్యానాయక్, శంకర్‌నాయక్, గండ్ర వెంకటరమణారెడ్డి, నన్నపునేని నరేందర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, గండ్ర జ్యోతి, నాగజ్యోతి తదితర జిల్లా ముఖ్యనేతలతోపాటు మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఏ జీవన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వంశీధర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నేతలు మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ అధినేత ఆదేశాలతో ఉద్యమ సమయంలో కూడా అనేక భారీ సభలను సమర్థంగా నిర్వహించి విజయవంతం చేశామని చెప్పారు. వరంగల్‌లో సభ నిర్వహణ పార్టీకి కలిసొచ్చే అంశమని ఆనందం వ్యక్తంచేశారు. ఇప్పటికే వరంగల్ సమీపంలోని ఎలతుర్తి వద్ద 1,213 ఎకరాల స్థలాన్ని రజతోత్సవ మహాసభ నిర్వహణ కోసం తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందులో 154 ఎకరాలు మహాసభ ప్రాంగణం ఉంటుందని చెప్పారు. పార్కింగ్ కోసం 1,059 ఎకరాలు కేటాయించామని, ఇందులో దాదాపు 50,000 వాహనాలను పార్కింగ్ చేసుకునే వీలుంటుందని తెలిపారు. కనీవినీ ఎరుగని రీతిలో మహాసభను నిర్వహిస్తామని, రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు, ప్రజలు భారీ ఎత్తున తరలివస్తారని చెప్పారు. సభకు తరలివచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల బాటిళ్లను సిద్ధంగా ఉంచనున్నట్టు వివరించారు. ట్రాఫిక్ తదితర ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకం కలగకుండా 1,500 మంది వలంటీర్లతోపాటు అత్యవసర వైద్యసేవలను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

# దుర్గమ్మ ఆలయానికి గ్రానైట్ అందజేసిన చిలువేరు సమ్మి గౌడ్

## అడిగితే లేదనకుండా సహాయం చేసే సహృదయుడు చిలువేరు సమ్మి గౌడ్ - మాజీ వార్డు సభ్యులు బద్రు నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి గుడి తండా లో నిర్మిస్తున్న కనకదుర్గమ్మ ఆలయానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గ్రానైట్ అందజేశారు. ఈ సందర్భంగా తండావాసులు శాలువాతో సత్కరించి దుర్గమ్మ ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుతూ మాజీ వార్డు సభ్యులు బద్రు నాయక్ మాట్లాడుతూ మండలంలోని ఎన్నో గ్రామాలకు అడిగితే లేదనకుండా సహృదయంతో గ్రానైట్ లేదా విరాళాలు అందించి ఆయా గ్రామాల గ్రామదేవతల ఆశీస్సులు ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి అని అన్నారు.అదేవిధంగా మాజీ వార్డు సభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ ఏమీ ఆశించకుండా నిస్వార్థమైన ప్రేమతో నిరుపేదలకు సహాయాన్ని అందించడమే కాకుండా ఎవరు అడిగినా సరే వెంటనే స్పందించి అడిగిన ప్రతి వారికి ఆలయాల నిర్మాణాలకు తన వంతు సహాయంగా విరాళాలు అందజేయడంలో ముందుండే వ్యక్తి సమ్మి గౌడ్ అని ఇలాంటి వ్యక్తికి ప్రజలు ప్రజాక్షేత్ర పాలనలో అవకాశం కల్పిస్తే ప్రతి గ్రామం అభివృద్ధి దిశలో ఉంటుందని,వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ బద్రు,బానోతు వెంకన్న (డోజర్), గుగులోత్ బద్రు,భూక్య రవి,బానోత్ మోహన్, బానోత్ సుక్య,తేజావత్ పవన్,బానోత్ రమేష్, బాధావత్ వెంకన్న భానోత్ తులసి రామ్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా ప్రారంభమైన సన్నబియ్యం పంపిణీ







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని,ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.మంగళవారం ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో గల రేషన్ షాపుల్లో తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఆహార భద్రతా కార్డులు కలిగిన వారికి ఇప్పటివరకు ఇస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయనున్నా మన్నారు.వేల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న బియ్యంలో 85 శాతానికి పైగా దుర్వినియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్య తరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆ సమీపంలోనే దళారులకు కిలో రూ.10 నుంచి 13 రూపాయలకు విక్రయించడం,లేదంటే డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా అతను ఇచ్చిన మొత్తం తీసుకుని వెళ్లడం జరిగేదని ఇప్పుడా పరిస్థితి ఉండదన్నారు.రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ పేదలకు ఓ వరం వంటి దన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దన్వాల్, ఎంపీడీఓ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు బిళ్ళ రామ్మోహన్, ఎల్లయ్యయాదవ్, ఈరంటి లింగం, రాజ శేఖర్, రాధాకిషన్ గౌడ్, కిషోర్, రవికుమార్, కామప్ప, ఆకారం సాయిలు, జహీరోద్దీన్, కిరణ్,రవి, తదితరులున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999